ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 147

బుధవారం 27 నవంబర్ 2024 / చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ / HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## రూ. 18.9 కోట్లు మాత్రమే రిషబ్ పంత్ చేతికి..



7

## తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా

# కులగణన




- కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
- తెలంగాణలో రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- రాష్ట్రంలో 92 శాతం సర్వే పూర్తి
- రాహుల్ గాంధీకి అండగా ఉంటాం
- ఆయన నాయకత్వంలో అందరికి న్యాయం
- ఎఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**న్యూఢిల్లీ, రోమింగ్ న్యూస్:** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల కు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నా రని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో

## విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ





## మేము ఎవరి కాళ్లు ఒత్తలేదు

- జాతీయ ప్రాజెక్టులతో మాకేం సంబంధం?
- సీఎంకు ఏమైనా పరిజ్ఞానం ఉందా?
- మేం రెడ్ సిగ్నల్ ఇస్తే.. మీరు రెడ్‌కార్పేట్ వేశారు!
- అదానీపై రేవంత్ తప్పుడు నివేదిక ఇచ్చారు?
- ఆయన తప్పును మాపై రద్దే ప్రయత్నం చేస్తున్నారు
- నన్ను తిడితే ఏం ఫరక్ పడదు!?
- సర్పంచ్‌ను వేధించిన రేవంత్‌రెడ్డి పెద్ద శాడిస్ట్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** తాము ఎవరి కాళ్లు ఒత్తలేదని, లుచ్చ పనులు అసలే చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీ ఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

మిగతా 3 లో



## గెలిస్తే.. సరేసరి.. లేకుంటే ట్యాంపరింగా?

కేఏ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం



## పెరుగుతున్న చలి తీవ్రత

- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు

04

## ఉపాధ్యాయుల గణాంకాలపై

# సర్కారు ఫోకస్

- సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు
- బడి పిల్లలకు, ఉపాధ్యాయులకు లేని పొంతన
- 2 వేల పాఠశాలల్లో ఒక్క విద్యార్థి చేరని వైనం
- మారుమూల గ్రామాల్లోనూ ప్రైవేటు వైపు మొగ్గు

03



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డా యి. ఈ ఏడాది విద్యా సంవత్స రంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది.



## జర్నలిస్టులపై ఎందుకు

# అంత కక్ష

- సుప్రీం తీర్పునకు బీఆర్ఎస్, కాంగ్రెస్సే కారణం
- బీజేపీ పవర్‌లోకి రాగానే జేఎన్‌జే సొసైటీలకు ఇండ్లు
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన

మిగతా 2 లో

## స్వేచ్ఛను హరిస్తే

# ఊరుకోం



03

- భరోసా ఇచ్చేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం సిగ్గుచేటు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం

## నియంత పోకడలకు నిదర్శనం రేవంత్‌రెడ్డి

- పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

03



## గిరిజన ఆశ్రమ విద్యార్థి శైలజకు

# అంతిమ వీడ్కోలు

- రహదారుల దిగ్బంధం.. • సొంతూరు ఉద్రిక్తత
- ఎమ్మెల్యే కోవ లక్ష్మీ హౌస్ అరెస్ట్
- మృతదేహాన్ని కలెక్టరేట్‌కు తీసుకెళ్లేందుకు యత్నం
- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు
- అసిస్టెంట్ కలెక్టర్ హామీతో అంత్యక్రియలు

## వాంకిడి మండలంలో హై టెన్షన్



ఆసిఫాబాద్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన విద్యార్థిని శైలజ అంత్యక్రియలు మంగళవారం ఉద్రిక్తతల నడుమ పూర్తయ్యాయి. బాలిక మృతదేహాన్ని అర్ధరాత్రి సొంతూరు దాబా గ్రామానికి తరలించారు. కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు ఆందోళన నేపథ్యంలో ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ అలం, కొమురంభీం ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 500మంది పోలీసు బలగాలు మొహరించాయి. గ్రామంలోకి ఎవరూ వెళ్లకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ప్రయత్నించగా,

మిగతా 2 లో

## మళ్లీ ఫుడ్ పాయిజన్

మాగనూరు స్కూల్‌లో వికటించిన మధ్యాహ్న భోజనం

- 21 మంది విద్యార్థులకు అవస్థత
- వారం రోజుల్లో మరో ఘటన
- ప్రభుత్వ తీరుపై హరీశ్‌రావు ఫైర్

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
27 నవంబర్
2024





# మళ్లీ ఫుడ్ పాయిజన్





**నారాయణపేట, నవంబర్ 26 :** నారాయణపేట జిల్లా మాగనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మరోసారి మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు రోజు మాదిరిగానే మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం తిన్న తర్వాత 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో వెంటనే వారిని మాగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గత బుధవారం ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారణాలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో మురళీధర్‌రెడ్డి, భోజన నిర్వహణ ఇన్‌ఛార్జి హెచ్‌ఎం బాపురెడ్డిలను సస్పెండ్ చేస్తూ పాఠశాల విద్యా సంచాలకుడు ఈవీ నర్సింహారెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆ పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీని రద్దు చేశారు. ఆ ఘటన మరువక ముందే మరో 21 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం గమనార్హం. నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరోసారి ఫుడ్‌పాయిజన్ జరగడంపై హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. ఫుడ్‌పాయిజన్ జరిగి 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై పది రోజులు కూడా గడవకముందే మళ్లీ ఫుడ్‌పాయిజన్ జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంతులు, కడుపునొప్పితో 30 మంది విద్యార్థులు జిల్లా దవాఖానాలో చేరిన దుస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నా, ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కనీస చర్యలకు ఉపక్రమించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయని అన్నారు. మాటలే తప్ప చేతలు లేని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆస్పత్రి పాలవ్వాలని.. ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలని ప్రశ్నించారు.

## జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, నవంబర్ 26 :** తెలంగాణ జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సబ్జెకుల ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా జేఎల్ ఎకనామిక్స్ ఫలితాలను టీజీపీఎస్సీ తాజాగా విడుదల చేసింది. ఎకనామిక్స్, ఎకనామిక్స్ ఉర్దూ మీడి యం పోస్టులకు ఎంపికైన వారి ఫలితాలను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ తెలిపారు. మరోవైపు జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీలో భాగంగా ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగుతుంది. నేడు మరి కొంతమంది అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో ప్రకటించింది.

# తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా కులగణన


మొదటి పేజీ తరువాయి

రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్ని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.



# విమానాశ్రయాల అభివృద్ధి

**న్యూఢిల్లీ, నవంబర్ 26 :** రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.



# శైలజకు అంతిమ వీడ్కోలు







**ఆసిఫాబాద్ వాంకిడి :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన విద్యార్థిని శైలజ అంత్యక్రియలు మంగళవారం ఉద్రిక్తతల నడుమ పూర్తయ్యాయి. బాలిక మృతదేహాన్ని అర్ధరాత్రి సొంతూరు దాబా గ్రామానికి తరలించారు. కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు, ఆదివాసీ సంఘాలు ఆందోళన నేపథ్యంలో ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ అలం, కొమురంభీం ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 500మంది పోలీసు బలగాలు మొహరించాయి. గ్రామంలోకి ఎవరూ వెళ్లకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ప్రయత్నించగా, పోలీసులు ఆమెను గృహనిర్బంధం చేశారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే వచ్చేంత వరకూ అంత్యక్రియలు జరగనివ్వమని, లేకుంటే కలెక్టర్ కార్యాలయానికి మృతదేహాన్ని తీసుకెళ్తామని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పట్టుబట్టారు. మంగళవారం ఉదయం ధాబా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్సీ దండే విట్టల్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు కుటుంబ సభ్యులు , గ్రామ పెద్దలతో చర్చలు జరిపి అంతక్రియలు జరపాల్సిందిగా సూచించారు. గ్రామస్తులు కుటుంబ సభ్యుల ఆశ్రునయనాల మధ్యన విద్యార్థిని శైలజ అంతక్రియలు పూర్తి చేశారు.

### ధాబా గ్రామంలో ఉద్రిక్తత..

విద్యార్థిని శైలజ మృతి చెందిన విషయం వాంకిడి మండలంలో దానవాలాల వ్యాపించడంతో విద్యార్థిని మృతదేహంతో ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముట్టడి నిర్వహించేందుకు ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని వారిని అక్కడి నుండి చెదరగొట్టారు. ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి తరలించే క్రమంలో వారిని ఎందుకు అరెస్టు చేశారు? అంటూ గ్రామస్తులు, మహిళలు పోలీసు వాహనం ఎదుట ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు గ్రామస్తుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ప్రజా , విద్యార్థి సంఘాల నాయకులు బుర్స పోచయ్య , మర్స్కోల సరస్వతి , దుర్గం దిన్కర్ , కార్తీక్ , చిరంజీవి ఆందోళన చేపట్టి ఇన్చార్జి జిల్లా మంత్రి రావాలి విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు.

### మీడియాకు అనుమతించని పోలీసులు

ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి చెందిన విషయం తెలిసిన మీడియా ప్రతినిధులు వాంకిడి మండలం ధాబా గ్రామానికి వెళ్లడానికి ప్రయత్నించగా వాంకిడి మండల కేంద్రంలోని వారిని పోలీసులు అడ్డుకున్నారు. విద్యార్థిని శైలజ అంతక్రియలను కవరేజ్ చేయడానికి వెళుతున్న మీడియాను అడ్డుకోవడం పై జర్నలిస్టులు ఆక్షేపించారు. మీడియాను అంతక్రియలకు హాజరైతే గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటాయని పోలీసులు మీడియా ప్రతినిధులకు నచ్చ చెప్పాలని ప్రయత్నించారు. అంతక్రియలు ముగిసిన తర్వాత వాంకిడి నుండి దాబా గ్రామానికి వెళ్లడానికి అనుమతించారు.

### అసిస్టెంట్ కలెక్టర్ హామీతో..

శైలజ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజా సంఘాలు, కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. ఇంచార్జ్ మంత్రి సీతక్కతో ఎమ్మెల్సీ దండే విట్టల్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఫోన్లో మాట్లాడి కొన్ని షరతులకు అంగీకరించారు. పేదింటి శైలజ కుటుంబానికి పక్కా గృహం, రూ. 2 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని అసిస్టెంట్ కలెక్టర్ దీపక్ తివారి హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి రెండు ఎకరాల భూమి కూడా ఇచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. దీంతో ఆందోళన విరమించి మధ్యాహ్నం కన్నీటి వీడ్కోలతో శైలజ అంత్యక్రియలు నిర్వహించారు.

### కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్సీ విట్టల్

శైలజను కాపాడడానికి వైద్యులు విశ్వ ప్రయత్నాలు చేశారు కానీ దురదృష్టశత్తు విద్యార్థిని మృతి చెందడం బాధాకరమని అన్నారు. మంగళవారం ఆయన వాంకిడి మండలంలోని ధాబా గ్రామానికి చేరుకొని విద్యార్థిని మృతదేహానికి నివాళులు అర్పించారు. విద్యార్థిని కుటుంబానికి ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శైలజ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఫుడ్ పాయిజన్ కు సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకున్నారని దీనిపైన విచారణ కొనసాగుతున్నదని ఇలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. వసతి గృహం లోని సమస్యలు పరిష్కరించామన్నారు. విద్యార్థుల చదువులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ప్రభుత్వం వహిస్తుందని భరోసా కల్పించారు.

### న్యాయం జరిగేంత వరకు పోరాటం: కోవ లక్ష్మి

ప్రభుత్వ వైఫల్యం వల్లే శైలజ మృతి చెందిందని ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవ లక్ష్మి అన్నారు. శైలజ మృతదేహాన్ని ధాబా గ్రామానికి తరలించారని విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి పరామర్శించడానికి వెళ్లడానికి ప్రయత్నిస్తే పోలీసులు నవేదరి వద్ద అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకులకు బాబా గ్రామానికి వెళ్ళనిచ్చారు కానీ ఎమ్మెల్యే నైనా నన్ను అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. ఈ విషయంలో పోలీసుల ఎమ్మెల్యే మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శైలజ మృతికి బాధ్యత వహిస్తూ మంత్రి సీతక్క వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య నేనని దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. బాధిత కుటుంబాని ఆదుకోవాలని రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా , కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### ముమ్మాటికి ప్రభుత్వ హత్య: హరీష్ బాబు

శైలజ మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్య నని ఈ విషయాన్ని రాబోయే శాసనసభ సమావేశాలలో లేవనెత్తుతనని అన్నారు. వసతి గృహాలకు నిత్యవసర వస్తువులు నాసిరకమే సరఫరా చేస్తున్నారని అన్నారు. ఇన్చార్జి మంత్రి సీతక్క దీనికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పటివరకు 42 మంది విద్యార్థులు చనిపోయారని తెలిపారు. ప్రభుత్వం వసతి గృహాలపై నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. శైలజ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### రాజకీయం చేయొద్దు : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి పట్ల కొన్ని సంఘాలు , కొంతమంది వ్యక్తులు రాజకీయం చేస్తున్నారని ఇటువంటి రాజకీయాలు సమంజసం కాదన్నారు. విద్యార్థిని చికిత్స కోసం ప్రభుత్వం ఇప్పటిదాకా దాదాపు 16 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఫుడ్ పాయిజన్ కు గురి అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం కోసం 25 లక్షల రూపాయల పైన ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని గ్రామంలో చింతకుంట గ్రామంలో సంగీత అనే విద్యార్థిని మరణిస్తే తనని మూడు రోజులపాటు గృహ నిర్బంధం చేశారని గుర్తు చేశారు. సంగీతను కనీసం అధికార పక్షానికి చెందిన ప్రజాప్రతినిధులు ,నాయకులు ఎవరు కూడా కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు , ధాబా గ్రామ పెద్దలతో చర్చలు జరిపినామని వారి డిమాండ్ల మేరకు వారికి ఇందిరమ్మ ఇల్లు ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతక్రియల కోసం ప్రస్తుతం 20 వేల రూపాయలు అందించామని, మరో లక్ష రూపాయలు ఖర్చుల నిమిత్తం ఇవ్వడం జరిగిందన్నారు. ఎక్స్గ్రేషియా విషయంలో జిల్లా మంత్రితో మాట్లాడి త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శైలజ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తానన్నారు.

### పోలీసుల భారీ బందోబస్తు

వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతి చెందడంతో జిల్లాలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట వారి గేట్లు ఏర్పాటు చేశారు. వాంకిడి మండలం కేంద్రంతోపాటు ధాబా గ్రామంలో పోలీసులు బలగాలు మోరాయించాయి . కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం , అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు , డీఎస్పీలు పర్యవేక్షించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
27 నవంబర్
2024





# మేము ఎవరి కాళ్లు ఒత్తలేదు

- జాతీయ ప్రాజెక్టులతో మాకేం సంబంధం?
- సీఎంకు ఏమైనా పరిజ్ఞానం ఉందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 26 :** తాము ఎవరి కాళ్లు ఒత్తలేదని, లుచ్చ పనులు అసలే చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నీ లెక్క లుచ్చా పనులు చేసి.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు తనది కాదని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. ఫ్రస్ట్రేషన్‌లో తనను తిడుతున్నావ్ సరే తనకు ఏమీ ఫరక్ పడదన్నారు. ప్రశ్నిస్తే తాను సైకోనా అని ప్రశ్నించారు. కొండారెడ్డిపల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావన్నారు. మరి నువ్వు శాడిస్ట్ వా అని నిలదీశారు. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివని ఫైరయ్యారు. ఏం చేస్తావో చేసుకో, తాము నీకు భయపడేవాళ్ల కాదన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. 'మృత్యువుతో పోరాడి చనిపోయిన శైలజకు సంతాపం తెలిపారు. గురుకులాల్లో చనిపోయిన 48 మంది విద్యార్థుల మృతిబాధాకరమని పేర్కొన్నారు. గురుకులాల్లో పరిస్థితులపై రేవంత్ ఇప్పటివరకు సమీక్ష జరపలేదని, ఆందోళనలో ఉన్న లక్షలాది మంది గురుకుల విద్యార్థుల కుటుంబాల తరపున రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని తప్పకుండా నిలదీస్తాం, చీల్చి చెండాడుతామని హెచ్చరించారు. రాహుల్ తిట్టినందుకు రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడని, చిట్టినాయుడికి చిప్ దొబ్బినట్లు అనిపిసుందని ఎద్దేవా చేశారు. అదానీతో బీఆర్ఎస్ అనుబంధం ఉందని రేవంత్ ఆరోపించాడని, జాతీయ రహదారుల ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందా?. రక్షణ శాఖ ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉ ంటాయా?. ఎంపీగా పనిచేసినోడికి ఈ మాత్రం తెలియదా?. 700 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్ల ప్రాజెక్టు కూడా కేంద్రానిదేనని తెలిపారు. డ్రైపోర్ట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తారని, కేంద్రం అనుమతి ఇస్తే డ్రైపోర్టు నిర్మాణం జరుగుతుందన్నారు. మైక్రోసాఫ్ట్ నుంచి రెండు దశల్లో ఒకసారి రూ. 15 వేల కోట్లు. రెండోసారి రూ. 16 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గుర్తు చేశారు. కానీ ఈ ముఖ్యమంత్రి మాత్రం అది అదానీ డేటా సెంటర్ అని రిలీజ్ చేశాడన్నారు. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ పెట్టుబడిని అదానీ డేటా సెంటర్ అని తప్పుడు ప్రచారం చేశారు. నీకు సబ్జెక్ట్ తెలియక ఏదీ పడితే అది మాట్లాడితే రాష్ట్ర గౌరవం మంటకలుస్తుంది. గతంలో కూడా విప్రో ఛైర్మన్ సత్య నాదెళ్ల అంటూ నవ్వుల పాలు అయ్యావని కేటీఆర్ అన్నారు. మైక్రోసాఫ్ట్ వచ్చాక ఆమెజాన్ వచ్చిందని, ఆమెజాన్ రూ. 36 వేల కోట్లు పెట్టుబడులు పెట్టిందని అన్నారు. మొత్తం రూ. 67 వేల కోట్ల విదేశీ పెట్టుబడులను మేము తీసుకొస్తే నేను అదానీని కలిశాను అని ఫోటో రిలీజ్ చేశాడన్నారు. బరాబర్ దావోస్‌లో కలిశానని, ఆ ఫోటోను నేనే నా ట్విట్టర్‌లో పెట్టాను. నీలాగా ఇంటికి పిలిపించుకుని నాలుగు గంటలు రహస్యంగా కలవలేదు, కోహినూర్ హోటల్‌లో కాళ్లు పట్టుకోలేదు. నాకు నీలాగా లుచ్చా పనులు చేసే అలవాటు లేదు. ఏదీ చేసిన బజాప్తా చేస్తా. అదానీ మేము అసలు ఎంకరేజ్ చేయలేదు. నీ లెక్క లుచ్చా పనులు చేసే.. ఆయన కాళ్లు ఒత్తుకుంటూ ఉండే అలవాటు నాది కాదు. ఫ్రస్టేషన్‌లో నన్ను తిడుతున్నావ్ సరే నాకు ఏమీ ఫరక్ పడదు. ప్రశ్నిస్తే నేను సైకోనా?. కొండారెడ్డి పల్లిలో నీ కోసం పనిచేసిన మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు కారణమయ్యావ్. మరి నువ్వు శాడిస్ట్ వా?. నువ్వు తప్పు చేసి మా మీద రుద్దే ప్రయత్నం చేస్తున్న శాడిస్ట్ ముఖ్యమంత్రివి. ఏం చేస్తావో చేసుకో. నీకు భయపడేవాళ్ల కాదు మేము. కొడంగల్‌లో వృద్ధుడైన సాయిరెడ్డి అనే మాజీ సర్పంచ్‌ని వేధించారు. సాయిరెడ్డి ఇంటిముందు గోడ కడితే బాధతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. శైలజ కుటుంబానికి పరామర్శకు వెళ్తామంటే మా ఎమ్మెల్యే లక్ష్మిని అడ్డుకున్నారు. కొడంగల్‌లో 9 మిలియన్ మెట్రిక్ టన్నుల సిమెంట్ ఫ్యాక్టరీ పెడతారట. రామన్నపేటలో ప్రజలు తిరగబడితే కొడంగల్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ పెడుతున్నారు. అదానీ, అల్లుడు, అన్నలు, బావమరిది కోసం రేవంత్ పనిచేస్తున్నారు. అదానీ గత నెల 14న రేవంత్‌కు చెక్ ఇచ్చాడు. ఇంతవరకు ఆ చెక్ ఎందుకు క్యాష్ చేయలేదు?. అదానీ గజదొంగ అని మొన్న ముంబైలో రేవంత్ మాట్లాడారు. అదానీ గురించి నిన్ననే తెలిసిందని రేవంత్ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారు. అదానీతో రూ.12,400 కోట్ల ఒప్పందాలు ఎందుకు రద్దు చేయడం లేదు. వంద కోట్లు వెనక్కి ఇచ్చి వేల కోట్లు నొక్కేసే కుట్రలు చేస్తున్నారు. గతంలో అదానీ ఆఫర్‌ను కేసీఆర్ తిరస్కరించారు.

# నియంత పోకడలకు నిదర్శనం రేవంత్‌రెడ్డి

**పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్, నవంబర్ 26 :** ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దు రదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూర్పార పొడస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాం కిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహ రించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు.

# ఎందుకు అంత కక్ష



**మొదటి పేజీ తరువాయి**

తీర్పును గౌరవించాచాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉ పయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# ఉపాధ్యాయుల గణాంకాలపై సర్కారు ఫోకస్

**సర్కారు బడుల్లో టీచర్ల లెక్కలు తీస్తున్న అధికారులు**

**హైదరాబాద్, నవంబర్ 26 :** రాష్ట్రంలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల గణాంకాలపై తెలంగాణ సర్కారు ఫోకస్ పెట్టింది. బడిలో పిల్లలకు ఉన్న టీచర్లకు పొంతన ఉందా లేదా అనే దానిపై విద్యాశాఖ అధికారుల ఆరా తీయగా సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ఏడాది విద్యాసంవత్సరంలో దాదాపు 2 వేల పాఠశాలల్లో ఒక్క స్టూడెంట్ కూడా చేరలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విద్యాశాఖ అధికారుల లెక్కల ప్రకారం రాష్ట్రంలో2024-25 సంవత్సరానికి గాను 1899 బడుల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. ఈ పాఠశాలల్లో అప్పటికే 580 మంది టీచర్లు ఉన్నారు. ఎవరైనా స్టూడెంట్స్ చేరకపోతారా అని ఎదురుచూసిన విద్యాశాఖకు నిరాశ ఎదు-రుకాగా పిల్లలు లేని స్కూల్స్‌లో టీచర్లు ఏం చేస్తారని వారిని ఇతర స్కూల్స్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. తెలంగాణలో మొత్తం 26,101 పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది విద్యార్థుల బడిబాట తర్వాత ఏ స్కూల్‌లో ఎంతమంది చేరారు. ఎంతమంది స్టూడెంట్స్ ఉన్నారు అనే లెక్కలు అధికారులు తీశారు. 1899 పాఠశాలల్లో ఒక్కరు కూడా చేరలేదు. ఇందులో 1818 ప్రాథమిక పాఠశాలలు కాగా.. 48 యూపీఎస్, 33 హైస్కూల్స్ ఉన్నాయి. పదిమందిలోపే పిల్లలున్న పాఠశాలలు 4 వేల 314 ఉన్నాయి. అందులో 3326 మంది టీచర్లు పాఠాలు చెబుతున్నారు. ఒక స్టూడెంట్ నుంచి 10 మంది వరకు ఉన్న పాఠశాలలు %-% 2415 , 2746 టీచర్లు పని చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రైవేటు పాఠశాలల వైపు పేరెంట్స్ మొగ్గు చూపుతుండటంతో ఎన్ రూల్‌మెంట్ తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలో హైస్కూల్స్‌లో స్టూడెంట్స్ తక్కువగా ఉన్నా విద్యాప్రమాణాలపై ఎఫెక్ట్ పడకుండా ఉండటం కోసం సబ్జెక్టులకు సరిపడా టీచర్స్‌ను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందికి పైగా స్టూడెంట్లున్న స్కూళ్లు 9,963 ఉండగా.. వాటిలో 4313 ప్రైమరీ, 1532 యూపీఎస్, 4118 ప్రైమరీ స్కూళ్లున్నాయి. వీటిలో 75,023 మంది టీచర్లు పనిచేస్తున్నారు. ప్రతి స్కూల్?లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధికారులు టీచర్లను అలాట్ చేస్తున్నారు. అయితే ప్రైమరీ స్కూళ్లే కాదు.. హైస్కూళ్లు కూడా జీరో ఎన్?రోల్?మెంట్ ఉండగా, సింగిల్ డిజిట్ స్కూల్‌లు కూడా ఉండటం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# స్వేచ్ఛను హరిస్తే ఊరుకోం

- భరోసా ఇచ్చేందుకు వెళ్తుంటే అడ్డుకోవడం సిగ్గుచేటు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం



**హైదరాబాద్, నవంబర్ 26 :** ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని పోలీసులు అడ్డుకోవడంపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామా నికి వెళ్తున్న ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బారికెడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని చెప్పారు. ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్స వం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుం టున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగా ణ కాంగ్రెస్ ప్రభు త్వం అడుగడుగునా తుంగలో తొక్కుతు న్నదని మండిప డ్డారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలని విమర్శించారు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. వాంకిడి గురుకులంలో ఫుడ్ పాయిజన్ వల్ల బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మి సహా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటు.

# 4న పెద్దపల్లిలో సీఎం సభ

**నియామక పత్రాలు అందజేయనున్న సీఎం**
**9 వేల మంది అభ్యర్థులకు అందజేసే అవకాశం**

**హైదరాబాద్, నవంబర్ 26 :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్-4తో పాటు వివిధ పరీక్షల్లో రిక్రూటైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం ఏర్పాటై ఏడాది గడు-స్తుండటంతో పెద్దపల్లిలో నిరు ద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందుకు పెద్దపల్లి జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తారు. ఆ రోజు నిరుద్యోగ యువతితో భారీ బహిరంగ సభ నిర్వహించి ఇటీవల వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు నియామ క పత్రాలు అందజేయనున్నారు. అందుకు భారీ బహిరంగ సభకు అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులతో కలిసి పెద్దకల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సభా స్థలాన్ని పరిశీలించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని తెలిపారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. సీఎం టూర్ ప్రజా పాలన విజయోత్సవ సభ సందర్భంగా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పెద్దకల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని ఆదేశిం చారు. నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొను గోలు చేయాలని సూచించారు. ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు : రాహుల్

**న్యూఢిల్లీ, నవంబర్ 26:** మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
27 నవంబర్
2024







# శ్రీలక్ష్మీనరసింహునికి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కి మంగళవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ ముఖ మండపంలో లక్ష పుష్పార్చన కన్నుల పండువుగా నిర్వహించారు. వివిధ పూజలు ఆర్జిత కైంకర్యాల ద్వారా శ్రీస్వామి వారికి రూ:-31,06,451 ఆదాయము సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి భాస్కర్ రావు తెలిపారు. శ్రీ స్వామి వారికి 1270మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.

కళ్యాణ కట్ట 63,500/-
ప్రధాన బుకింగ్ 2,04,610/-
కైంకర్యములు9,102/-
సుప్రభాతం 8900 /-
బ్రేక్ దర్శనం 1,81,200/-
వ్రతాలు 5,06,400 /-
వాహన పూజలు3000 /-
VIP దర్శనం 2,27,400 /-
ప్రచారశాఖ 52,250 /-
పాతగుట్ట 17,000/-
కొండపైకి వాహన ప్రవేశం 3,00,000/-
యాదఋషి నిలయం 1,04,604/-
సువర్ణ పుష్పార్చన67,548/-
శివాలయం 10,250/-
శాశ్వత పూజలు 77,500/-
పుష్కరిణ 1100 /-
ప్రసాదవిక్రయం 10,29,340/-
లాకర్స్ 300/-
అన్నదానం 54,217/-
విమానాగోపురం 24,422/-
లీజేస్ 1,53,096/-
ఇతరములు 10,712/-



# మాసాయిపేటలో అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో మంగళవారం అంగన్వాడీ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అంతకు ముందు యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఏర్పాటు చేసిన రోప్స్ సందర్శించారు. ఆ తర్వాత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఓటు వేసే కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతోపాటు ఓటు వేశారు. తర్వాత మాసాయిపేట గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే తాను చదువుకున్న తరగతి గది బెంచిపై కూర్చున్నారు. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ఆ తర్వాత మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాలలో భాగంగా, రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది అందులో భాగంగా ఆలేరు నియోజకవర్గం యాదగిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో 10లక్షల రూపాయల నిధులు తో అంగన్వాడి నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# దిల్ సుఖ్‌నగర్ లోటస్ లాప్‌లో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

దిల్ సుఖ్ నగర్, రోమింగ్ న్యూస్: లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి హాజరై విద్యార్థులకు అమూల్యమైన సందేశం అందజేశారు. స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో భారత రాజ్యాంగ ప్రాథమిక లక్ష్యాలను ప్రతిబింబిస్తూ ప్రాంభిక ప్రకటనను చదివి వినిపించారు."భారతదేశ ప్రజలు

- న్యాయం: సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ,
- స్వేచ్ఛ: ఆలోచన, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం మరియు ఆరాధనలో స్వేచ్ఛ,
- సమానత్వం: హక్కులు మరియు అవకాశాలలో సమానత్వం,
- సోదరభావం: వ్యక్తిగత గౌరవం మరియు దేశ ఐక్యత, సమగ్రతను నిర్ధారించడంలో ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను చర్చించారు.

చైర్మన్‌జి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ, రాజ్యాంగం ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా నిలిచిందని, ప్రతి భారతీయుడు దీనిని గౌరవించి, దాని విలువలను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. "రాజ్యాంగం మనకు హక్కులను మాత్రమే కాదు, బాధ్యతలను కూడా గుర్తు చేస్తుంది. అందరికీ సమానత్వాన్ని మరియు స్వేచ్ఛను కల్పించడం ద్వారా దేశ ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శక్తి రాజ్యాంగంలో దాగి ఉంది" అని ఆయన అన్నారు.

**విద్యార్థుల ప్రదర్శనలు:**

విద్యార్థులు రాజ్యాంగంలోని విలువలను చాటి చెప్పే విధంగా ప్రసంగాలు, నృత్యాలు, పాటలు, మరియు కవి సమ్మేళనాలు నిర్వహించారు.






భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర, రాజ్యాంగ రూపకల్పన వెనుక వారి కృషి గురించి ప్రత్యేక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను చాటిచెప్పాయి.

స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "రాజ్యాంగ దినోత్సవం మన హక్కులు మరియు బాధ్యతల పట్ల మనకు గుర్తింపు కలిగించే రోజు. ఈ వేడుక విద్యార్థుల్లో దేశభక్తిని, సమాజ సేవా స్ఫూర్తిని పెంచే లక్ష్యంతో జరుపుకుంటున్నాం" అన్నారు.

ఈ కార్యక్రమం భారత రాజ్యాంగంలో ప్రతిబింబించిన విలువలను ప్రతిష్ఠిస్తూ, యువతలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంగా నిలిచింది. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి విలువలను జీవన విధానంగా అవలంబించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం అందరికి గుర్తు చేసింది. ఈ వేడుకలు విద్యార్థులు మరియు సిబ్బందిలో దేశభక్తిని మరియు రాజ్యాంగ పట్ల గౌరవాన్ని పెంపొందించడంలో విజయవంతంగా నిలిచాయి.

# ఘనంగా అందోజు నాగభూషణం ఉద్యోగ విరమణ కార్యక్రమం

## ముఖ్య అతిధులుగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు





సంస్థాన్ నారాయణపురం, రోమింగ్ న్యూస్: జనగామ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గణిత ఉపాధ్యాయులు అందోజు నాగభూషణము ఉద్యోగ విరమణ మహోత్సవం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సన్నిహితులు ముఖ్య అతిథుల సమక్షంలో

ఆందోజు నాగభూషణము గారు మరియు వారి సతీమణి ఉమా రాణి దంపతులను శాలువ, పూల మాలలు వేసి మెమెంటోతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతో పనిచేసే నాగభూషణము గారి లాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని పాఠశాల విద్యార్థులను తన కూతుర్లు, కొడుకులు గా భావించి వారి అభ్యున్నతిని కాంక్షించే నాగభూషణము లాంటి ఆణిముత్యాలు సమాజంలో అరుదుగా కనిపిస్తారని కొనియాడారు. అంతే కాకుండా ఉద్యోగ విరమణ అనంతరం కూడా పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కి ఉచితంగా బోధన చేయడమే కాకుండా గ్రామంలో యువకులు ఏర్పాటు చేసిన కాలోజి గ్రంథాలయం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విలువైన భవిష్యత్తు కోసం ఉత్తమ బోధన అందించడం లో నాగభూషణము సతీమణి ఉమారాణి పాత్ర కూడా ఎంతైనా ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రస్తుత తరుణంలో విద్యా విధానంలో మార్పులు రావాలని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చెందాలని దీనిపై ప్రభుత్వం కూడా తగిన విధంగా ఆలోచన చేయాలని సూచన చేశారు. అదేవిధంగా మరొక ముఖ్యఅతిథి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ నాగభూషణము తాను చిన్ననాటి మిత్రులమని ఎంతో ఓర్పుతో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి విద్యార్థుల సేవే లక్ష్యంగా ఉద్యోగ విరమణ వరకు కృషి చేశారని కొనియాడారు. పాఠశాల హెడ్మాస్టర్ కత్తుల ఉదయ సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిర్యాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య నారాయణపురం మండల ఎంఈఓ గోలి శ్రీనివాస్ ఉద్యోగ సంఘాల మండల అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, చలపతి రెడ్డి విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ గాంధీ గుడి అర్చకులు కూరెల్ల నరసింహ చారి పెన్షనర్ సంఘ నాయకులు కానుగుగుల వెంకటయ్య, మోటే సత్తయ్య, నాగభూషణం గారి కుటుంబ సభ్యులు జంగయ్య, కిశోర్, బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్రసేనా రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, మిత్రులు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం
27 నవంబర్
2024







## మహాయుతిలో ముఖ్యమంత్రి

# పంచాయితీ

మహారాష్ట్ర సీఎం పదవిపై ఢిల్లీ పెద్దల కసరత్తు కొనసాగుతోంది. కానీ ఇప్పటి వరకు సీఎం పదవి కోసం పడిన పీటముడి వీడలేదు. చివరకు ఇది మహాయుతిలో ముసలం పుట్టిస్తుందా అనే అనుమానాలకు కలిగిస్తోంది. బిజెపి- శివసేన మధ్య విభేదాలు వచ్చే అవకాశం ఉన్నదా అనే అనుమానాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన నేత ఏక్‌నాథ్ షిండే, భాజపా తరపున గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉన్న దేవేంద్ర ఫడణవీస్ ఇద్దరూ కూడా ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం గట్టిగా పోటీపడుతున్నారు. కూటమి చీలికను ఎవ్వరూ కోరుకోవడం లేదు గానీ.. అనివార్యమైన పరిస్థితి వస్తే.. ఆ సంభావ్యతను తోసిపుచ్చలేమని పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అత్యధికంగా 132 సీట్లలో విజయం సాధించింది. మహాయుతి కూటమిలో కూడా వారి వాటా ఎక్కువ. కాబట్టి వారికే ముఖ్యమంత్రి పదవి దక్కాలనేది పలువురి వాదన. ఏక్‌నాథ్ షిండేకు ఒక అవకాశం ఇచ్చారు గనుక.. ఇప్పుడు ఆయన కూడా అవకాశం బిజెపికి ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని కొందరు అంటున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే సత్తా ఫడణవీస్ కు ఉన్నదని ఆ పార్టీ వారు గట్టిగా పట్టుపడుతున్నారు. అయితే శివసేన వాదన ఇంకో రకంగా ఉంది. ఏక్‌నాథ్ షిండే ముఖ్యమంత్రిగా ఉండగా తీసుకున్న నిర్ణయాలు, అందించిన సుపరిపాలన కారణంగానే మహాయుతి కూటమి ఘనవిజయం సాధించిందని, ఆ వియాన్ని తోసిపుచ్చలేమని వారు అంటున్నారు. కాబట్టి షిండేనే కొనసాగించాలనేది వారి వాదన. షిండేని పక్కకు తప్పిస్తే గనుక.. భారతీయ జనతా పార్టీ మిత్ర పక్షాలను వాడుకుని, తాము బలపడిన తర్వాత వారిని కరివేపాకులు వాడుకుని వదిలేస్తుందని అనేక మంది చేసే ఆరోపణలే నిజమౌతాయని వారు చెబుతున్నారు. తద్వారా బిజెపిని డిఫెన్సులోకి నెడుతున్నారు. బలాబలాల ప్రకారంగా చూస్తే భారతీయ జనతా పార్టీకి 132 మంది సభ్యులున్నారు. అదే సమయంలో ఎన్సీపీకి ఉన్న బలం 41 స్థానాలు. శివసేన(షిండే) 57 స్థానాలలో గెలిచింది. పరిస్థితులు వికటిస్తే గనుక.. శివసేన లేకుండా కూడా ఎన్సీపీ మద్దతుతో భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేయగలుగుతుంది. అయితే అలాంటి నిర్ణయం భాజపాకు అపరిమితమైన చెడ్డపేరు తెచ్చిపెడుతుంది. వారి విశ్వసనీయత దెబ్బతింటుంది. అందుకే కేంద్రంలోని పెద్దలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. షిండే, ఫడణవీస్ ఇద్దరూ గట్టిగా పట్టుపడుతున్నందువల్ల.. మంగళవారమే కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావల్సి ఉండగా.. ఇంకా నిర్ణయం జరగలేదు. రాజీ కుదరకపోతే మైత్రిలో ముసలం పుడుతుందని కొందరు అంచనా వేస్తున్నారు.


## హరీశ్‌రావును కలిసిన టీటీడీ చైర్మన్



**హైదరాబాద్, నవంబర్ 26:** మాజీ మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా విశేష సేవలు అందించిన నాయుడికి కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి సేవ చేసే భాగ్యం పొందడం అదృష్టమని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తారని హరీష్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలలో స్వామి దర్శనం కోసం వస్తున్నందున, తెలంగాణ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ నాయుడిని హరీష్ రావు కోరారు. తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి వంటి సేవలను మెరుగుపరచడానికి ఈ చర్యలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. హరీష్ రావు విజ్ఞప్తికి బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సిఫారసు లేఖలను పరిగణనలోకి తీసుకోవడం గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడతానని, టీటీడీ బోర్డులో చర్చించి, సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిద్ధిపేటలో కూడా టీటీడీ దేవాలయం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నందున, నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని హరీష్ రావు కోరారు. సిద్ధిపేటతో పాటు కరీంనగర్ లో నిర్మాణంలో ఉన్న టీటీడీ దేవాలయ పనులను పూర్తి చేసేందుకు బోర్డులో చర్చిస్తామని నాయుడు హామీ ఇచ్చారు.

## ఇందుగలడు..అందు లేడని లేదు..

# సర్వం అదానీ!



**రాజకీయంగా దేశంలో రెండవ అతి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రలో భారీ విజయ సాధించటంతో భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఆనందోత్సహాలు జరుపుకుంటున్నాయి. ఇదే సమయంలో కేంద్రంలోని అధికార పార్టీకి అదానీ వ్యవహారం తల నొప్పిగా మారింది. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీకి గత కొన్నేళ్లుగా అదానీ విషయంలో ప్రతిపక్షాల నుంచి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అమెరికాలో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు నమోదు కావటంతో ఇక్కడ ప్రధానీ మోడీ పరిస్థితి ఇరకాటంలో పడ్డట్టైంది. పార్లమెంటు శీతాకాల సమావేశాల తొలిరోజే ఉభయసభల్లో గందరగోళం చెలరేగింది. దీనిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్లమెంటులో దీనిపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించింది. ఈ గందరగోళం మధ్య ఉభయ సభలు వాయిదాపడ్డాయి, తగిన వివరణ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అదానీ విషయంలో ప్రభుత్వ తీరును ఆప్, తృణమూల్ కాంగ్రెస్ వంటి ఇతర పార్టీల ఎంపీలూ తప్పుబట్టారు.**

అదానీ కంపెనీలు కేంద్ర బిందువుగా గత నాలుగైదు రోజులుగా దేశవ్యాప్తంగా దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇక, రెండు తెలుగు రాష్ట్రాలలోనూ రాజకీయం అదానీ వ్యవహారం చుట్టే నడుస్తోంది. ఏపీ, తెలంగాణలో ఇప్పుడు ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పత్రికా సమావేశంలో.. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం విరాళం సేకరించడంపై కొందరు పాత్రికేయులు రాహుల్‌గాంధీని అడిగారు. ఒకపక్క సీఎం రేవంత్‌రెడ్డి విరాళాలు సేకరిస్తుంటే.. మరోపక్క మీరు ఎలా అదానీ తప్పులను ప్రశ్నిస్తారని రాహుల్ వద్ద ప్రస్తావించారు. ఇది తెలంగాణలో చర్చనీయమైంది. అదానీ విషయంలో తను గతంలోనే నేను వివరణ ఇచ్చానని... రాహుల్ కూడా అదానీపై తన పోరాటాన్ని విస్పష్టంగా ప్రజలకు వెల్లడించారని సీఎం రేవంత్ రెడ్డి చెబుతూ వస్తున్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏదైనా అంశంలో టెండర్లు పిలిస్తే.. అదానీనే కాదు.. అంబానీ, టాటా, బిర్లా వంటి వారు ఎవరైనాసరే.. నిబంధనల ప్రకారం ఆ టెండర్లను దక్కించుకుంటే.. వారికి రాజ్యాంగబద్ధమైన రక్షణ ఉంటుందని, వారు పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందని రాహుల్‌గాంధీ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పదే పదే అదానీ విరాళం వ్యవహారాన్ని ప్రస్తావిస్తోంది. దీంతో సీఎం రేవంత్ రెడ్డీ గులాబీ నేతలపై ఎదురుదాడికి దిగారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అదానీ సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు చాలానే ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అంతే కాదు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి అదానీ గ్రూప్ ఇస్తాన న్న రూ.100 కోట్ల విరాళాన్ని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించడానికి సిద్ధంగా లేదని సీఎం ప్రకటించారు. పక్క రాష్ట్రాలు, దేశాల్లో అదానీ గ్రూప్ కంపెనీల విషయంలో జరుగుతున్నవివాదానికి.. తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. క, పొరుగు రాష్ట్రం ఆంధప్రదేశ్ లో కూడా అదానీ-జగన్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. ఈ వ్యవహారంపై అధికార టీడీపీ ఎలా వ్యవహరిస్తుంది అనేది ఆసక్తిని కలిగిస్తోంది. రాష్ట్రంలో జగన్ రాజకీయ ప్రత్యర్థి కాగా..కేంద్రంలో బీజేపీ మిత్రపక్షంగా ఉంది. మెడీ, అదానీ అత్యంత సన్నిహితులు అనే విషయం బహిరంగ రహస్యమే.

ఇప్పుడు దీనిపై పార్లమెంట్లో టీడీపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాల్సి వుంది. కాగా. అదానీతో ఒప్పందానికి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి తేలుకుట్టిన దొంగలా వ్యవహరిస్తున్నారని లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. ఈ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. లక్ష కోట్ల భారం పడుతుందని విమర్శిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉండగా దీనిపై విమర్శలు చేసిన తెదేపా నాయకులు ఇప్పుడు నోరెత్తకపోవటం విచిత్రంగా ఉంది. ఒప్పందంలో రూ. 2,029 కోట్ల అవినీతి ఉందని, అందులో రూ. 1,757 కోట్లు జగన్‌కు అందినట్లు అమెరికా న్యాయవిభాగం తేల్చిన విషయం తెలిసిందే. యూనిట్ రూ. 1.99కు వచ్చే విద్యుత్తును రూ. 2.49 చొప్పున కొనడానికి ఎందుకు ఒప్పందం చేసుకున్నారనేది ఆరోపణ. టీడీపీ సర్కార్ జగన్‌పై కనీస విచారణకు సిద్ధపడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు మౌనం వీడి జగన్‌పై చర్యలు తీసుకోవాలి. మరోవైపు, అదానీ కేసులో ఇప్పుడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గౌతమ్ అదానీతో పాటు ఆయన సోదరుడి కుమారుడు సాగర్ అదానీకి యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (యూఎస్ ఎస్ఈసీ) సమన్లు జారీ చేసింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను పొందడానికి రూ.2,200 కోట్లు లంచం ఇచ్చారన్న ఆరోపణలపై తమకు వివరణ ఇవ్వాలని కోరింది. 21 రోజుల లోపు సమాధానం ఇవ్వాలని స్పష్టం చేసింది.నోటీసులకు స్పందించకపోతే తీర్పు వ్యతిరేకంగా వెలువడుతుందని యూఎస్ ఎస్ఈసీ హెచ్చరించింది. అదానీ వ్యవహారంలో ఆరోపణలు రుజువైతే..ఇటు ప్రజాకోర్టులో కూడాచాలా మందికి శిక్షలు తప్పవు!!

# పెరుగుతున్న చలి తీవ్రత

### సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు



**హైదరాబాద్, నవంబర్ 26 :** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్ధిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది. సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## గెలిస్తే.. సరేసరి..

# లేకుంటే ట్యాంపరింగా?



### కేఏ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, నవంబర్ 26 :** గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.

# డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 26 :** సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ చైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

## రామగుండంలో కోటి 30 లక్షల

# గంజాయి దహనం



**రామగుండం, నవంబర్ 26 :** పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో పట్టుబడ్డ రూ.కోటి 30 లక్షల విలువగల గంజాయిని డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మానకొండూరు వద్ద పోలీసులు దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ 2021 నుంచి వివిధ పోలీసు స్టేషన్‌లలో నమోదైన 64 కేసుల్లో నిందితుల నుంచి 521.544 కిలోల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, న్యాయాధిపతుల ముందు కేసు ప్రాపర్టీని ఎఫ్ఎస్ఎల్ కోసం శాంపిల్ తీసి మిగిలిన మొత్తాన్ని వెంకటరమణ ఇన్సినేటర్ ఫ్యాక్టరీ వద్ద పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేశామన్నారు. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారు రూ. 1,30,38,600 వివరించారు. అక్రమార్జనలో భాగంగా గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం స్థానిక, స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎవరైనా గంజాయి , ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం
27 నవంబర్
2024





# అరవీర భయంకరంగా
# ముంబై తుదిజట్టు!





ఐపీఎల్ మెగా వేలం ముగిసింది. జెడ్డా వేదికగా ఆది, సోమవారాల్లో జరిగిన ఈ మెగా ఆక్షన్ అంచనాలకు మించి సాగింది. మొత్తంగా 182 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసిన 10 ఫ్రాంఛైజీలు ఇందుకు రూ.639.15 కోట్లు ఖర్చుపెట్టాయి. ఇందులో 62 మంది విదేశీ ఆటగాళ్లున్నారు. అయితే గత సీజన్‌లోనూ పాయింట్ల పట్టికలో అట్టుడుగున నిలిచిన, అయిదు సార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఎనిమిది మంది విదేశీ ఆటగాళ్లతో సహా 23 మంది నాణ్యమైన ప్లేయర్లతో ముంబై ఇండియన్స్ తమ జట్టును నిర్మించుకుంది. ఈ మెగావేలంలో తమ బ్యాటింగ్-బౌలింగ్‌ను అత్యంత పటిష్ఠంగా చేసుకుంది. తమ పేస్ దళాన్ని చూస్తే ఏ ప్రత్యర్థి జట్టు అయినా వణికిపోయేలా సిద్ధం చేసింది. రిటైన్ లిస్ట్‌లో ఇప్పటికే గేమ్ ఛేంజర్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. బుమ్రాతో పాటు బంతి పంచుకోవడానికి ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌ను ముంబై ఇండియన్స్ తీసుకుంది. ఈ పేస్ త్రయాన్ని ఎదుర్కోవడం ఏ ప్రత్యర్థి జట్టుకు అయినా అత్యంత కఠిన సవాలే. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యకు తోడుగా విల్ జాక్స్ జట్టులో చేరాడు. దీంతో ముంబై ఇండియన్స్ టాప్-5 బ్యాటింగ్ ఆర్డర్ అరవీర భయంకరంగా మారింది. ఈ వేలంలో ముంబై స్పిన్ బలాన్ని కూడా పెంచుకుంది. కర్ణ్ శర్మ, అఫ్ఘనిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అల్లా గజన్‌ఫర్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ మిచెల్ శాంట్నర్‌ను జట్టులోకి తెచ్చుకుంది. అయితే ముంబై ఇండియన్స్ ఓ అంశం కలవరపెడుతోంది. ఇషాన్ కిషన్ స్థానాన్ని భర్తీ చేసే సమర్థవంతమైన వికెట్ కీపర్‌ను వేలంలో సాధించలేకపోయింది. రాబిన్ మింజ్, ర్యాన్ రికెల్టన్, కృష్ణన్ శ్రీజిత్‌లను సొంతం చేసుకున్నప్పటికీ ఇషాన్ తరహాలో జట్టుకు మద్దతు ఇస్తారా అనేది ప్రశ్న.

**ముంబై ఇండియన్స్ ప్లేయింగ్ 11 (అంచనా):**

రోహిత్ శర్మ, విల్ జాక్స్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, నమన్ ధిర్, రాబిన్ మింజ్, దీపక్ చాహర్, మిచెల్ శాంట్నర్, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, అల్లా గజన్‌ఫర్.

## శ్రీలంక యువ ఫాస్ట్ బౌలర్‌కు
## రూ. 1.20 కోట్లు
## ఖర్చు చేసిన కావ్య మారన్..

ఐపీఎల్ 2025 వేలంలో శ్రీలంక యువ ఫాస్ట్ బౌలర్ ఇషాన్ మలింగను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎంచుకుంది. 1.20 కోట్లకు కొనుగోలు చేశారు. ఇషాన్ ఫాస్ట్ బౌలర్, ఐపీఎల్‌లో మొదటిసారి ఆడనున్నాడు. వీరిని ఎంపిక చేసేందుకు జట్ల మధ్య పోటీ కూడా నెలకొంది. ఇషాన్ మలింగ అంతర్జాతీయ స్థాయిలో శ్రీలంక తరపున ఇంకా ఆడలేదు. కానీ, జూనియర్ స్థాయిలో ఆడుతూ తనదైన ముద్ర వేశాడు.ఇషాన్ రూ.30 లక్షల బేస్ ధరతో వేలంలోకి అడుగుపెట్టాడు. అతడి కోసం హైదరాబాద్ తొలిసారిగా వేలంలో నిలిచింది. ఆ తర్వాత రాజస్థాన్ కూడా రంగంలోకి దిగింది. ఇద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో మలింగ వేలం కోటి రూపాయలు దాటింది. ఆ తర్వాత హైదరాబాద్ రూ.1.20 కోట్ల పందెం కాసింది. దీంతో రాజస్థాన్ వైదొలిగింది. దీంతో 23 ఏళ్ల ఇషాన్ మలింగ హైదరాబాద్ జట్టులో భాగమయ్యాడు. అతను 2016 ఛాంపియన్ జట్టుకు 19వ ఆటగాడిగా నిలిచాడు. ఇషాన్ మలింగ లంక ప్రీమియర్ లీగ్‌లో జాఫ్నా కింగ్స్ తరపున ఆడుతున్నాడు. అతను కొంతకాలంగా శ్రీలంక ఏ జట్టులో కూడా ఉన్నాడు. ఇటీవల జరిగిన ఎమర్జింగ్ టీమ్‌ల టీ20 ఆసియా కప్‌లోనూ ఆడాడు. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్‌లు ఆడి ఆరు వికెట్లు తీశాడు. హాంకాంగ్‌పై 20 పరుగులకు రెండు వికెట్లు పడగొట్టడం అతని అత్యుత్తమ ప్రదర్శన. ప్రస్తుతం శ్రీలంక ఏ జట్టుతో కలిసి పాకిస్థాన్‌లో పర్యటిస్తున్నాడు. ఇక్కడ తొలి 50 ఓవర్ల మ్యాచ్‌లో 61 పరుగులిచ్చి మూడు వికెట్లు తీశాడు. ఇషాన్ మలింగ ఇప్పటి వరకు 13 టీ20 మ్యాచ్‌లు ఆడి 13 వికెట్లు పడగొట్టాడు. ఈ ఫార్మాట్‌లో అతని ఎకానమీ 7.35గా ఉంది. అతను 12 లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 20 వికెట్లు, 16 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 39 వికెట్లు సాధించాడు. ఇషాన్ ఈ ఏడాది చెన్నైలోని పేస్ ఫౌండేషన్‌లో శిక్షణ పొందాడు. చమిందు విక్రమసింఘే పర్యవేక్షణలో ఇక్కడ శిక్షణ పొందాడు.



## 13 ఏళ్ల బాలుడు ఐపీఎల్ ఆడొచ్చా?

'వైభవ్ సూర్యవంశీ' ప్రస్తుతం భారత క్రికెట్‌లో మారుమోగుతున్న పేరు. 13 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడైన వక్తిగా వైభవ్ సూర్య వంశీ చరిత్ర సృష్టించాడు. సోమవారం ముగిసిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఈ బీహార్ కుర్రాడిని కొనుగోలు చేసింది. రూ. 30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన వైభవ్ సూర్యవంశీ కోసం ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీ పడి మరీ రూ. కోటీ పది లక్షల భారీ ధరకు రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. దాంతో ఐపీఎల్ చరిత్రలోనే క్యాచ్ రిచ్ లీగ్‌లో భాగమైన అతిపిన్న వయస్కుడి వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. బీహార్‌లోని సమస్థిపుర్‌కు చెందిన వైభవ్ తండ్రి ప్రోత్సాహంతో నాలుగేళ్ల వయసులోనే బ్యాట్ పట్టాడు. వైభవ్ తండ్రి సంజయ్ సాధారణ రైతు. క్రికెట్‌పై అతనికి ఉన్న పిచ్చిని కొడుకుతో తీర్చుకోవాలనుకున్నాడు. కొడుకు ప్రాక్టీస్ కోసం ప్రత్యేక ప్రదేశాన్ని ఏర్పాటు చేశాడు. తండ్రి ప్రోత్సాహంతో క్రికెట్ ఓనమాలు నేర్చుకున్న వైభవ్.. కోచ్‌ల సాయంతో మరింత రాటు దేలాడు. 12 ఏళ్ల 284 రోజుల వయసులోనే సూర్య వంశీ.. బీహార్ తరపున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించాడు. ఆ తర్వాత భారత అండర్ 19 జట్టుకు ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియాతో జరిగిన యూత్ వన్డేలో సెంచరీ సాధించి తన సత్తా ఏంటో ప్రపంచానికి తెలియజేశాడు. ప్రస్తుతం అండర్ 19 ఆసియా కప్ ఆడేందుకు దుబాయ్‌లో ఉన్నాడు. వైభవ్ సూర్యవంశీ ప్రతిభ గురించి తెలుసుకున్న రాజస్థాన్ రాయల్స్.. వేలానికి ముందు అతన్ని ట్రయల్స్‌కు ఆహ్వానించింది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన ఈ ట్రయల్స్‌లో సూర్యవంశీ దుమ్మురేపాడు. ఒకే ఓవర్‌లో 17 పరుగులు చేయాలని ఆ జట్టు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ పెట్టిన టెస్ట్‌ను సూర్యవంశీ మూడు సిక్సర్లు బాది పాసయ్యాడని అతని తండ్రి తెలిపాడు. అయితే 13 ఏళ్ల పసిబాలుడు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లు ఆడే ఐపీఎల్ ఆడొచ్చా? క్రికెట్‌కు బాల కార్మికుల చట్టం వర్తించదా? అనే సందేహం చాలా మందికి కలుగుతోంది. బాల కార్మికల చట్టం ప్రకారం 14 ఏళ్లలోపు పిల్లలు ఎవరూ ఎలాంటి పనులు చేయవద్దు. ముఖ్యంగా డబ్బులు ఆర్జించే పనులు అస్సలు చేయకూడదు. ఇది క్రికెట్‌కు వర్తించదా? అనే సందేహం అందర్నీ వెంటాడుతోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) రూల్స్ ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే 15 ఏళ్ల వయసుండాలి. మరీ ఐపీఎల్‌కు ఈ రూల్ వర్తించదా? అనేది అందరి ప్రశ్న.

## రూ. 18.9 కోట్లు మాత్రమే
## రిషబ్ పంత్ చేతికి..



ఐపీఎల్ మెగా వేలంలో రిషబ్ పంత్ అత్యధిక ధర పలికిన సంగతి తెలిసిందే. లక్నో పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఈ వార్త తెలిసిన దగ్గరి నుంచి చాలా మందికి ఓ సందేహం వచ్చింది ఉంటుంది. రిషబ్ పంత్‌కు రూ.27కోట్లు ఆన్ హ్యాండ్ వస్తుందా అని అందరీ డౌట్ కచ్చితంగా వచ్చే ఉంటుంది. వాస్తవానికి పంత్ చేతికి రూ.27 కోట్లు రాదు.. రూ.27 కోట్లలో రూ.8.1 కోట్లు పన్నులకు పోగా పంత్ చేతికి రూ. 18.9 కోట్లు మాత్రమే అందుతాయి. అయితే పంత్ టోర్నీకి ముందు గాయపడితే డబ్బు రాదు. అలాగే వ్యక్తిగత కారణాలతో ఐపీఎల్ నుంచి తప్పుకున్నా కూడా డబ్బు ఇవ్వరు. టోర్నీ మధ్యలో గాయపడి మిగితా మ్యాచ్లకు దూరమైతే మాత్రం డబ్బు చెల్లిస్తారు. ఇక భారత్ మ్యాచ్ లకు ఆడుతూ గాయపడితే డబ్బు చెల్లిస్తారు. ఇది ఇలా ఉంటే తాజాగా రిషబ్ పంత్ ఇన్‌స్టాగ్రామ్‌లో హృదయ పూర్వక పోస్ట్‌తో ఢిల్లీ ఫ్రాంచైజీకి వీడ్కోలు పలికాడు. పంత్ ఢిల్లీ ఫ్రాంచైజీతో తన 9 సంవత్సరాల ప్రయాణం గురించి గుర్తుచేసుకున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్‌లో చేరడానికి ముందు అభిమానులకు వీడ్కోలు చెప్పాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌ను రూ. 20.75 కోట్లతో అధిగమించిన తర్వాత, పంత్ లక్నోకు చెందిన రూ. 27 కోట్ల రికార్డు రుసుముతో జట్టులో చేరాడు. మెగా-వేలంలో ఈ వికెట్ కీపర్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఎల్ఎస్‌జీ, డీసీలు పోటిపడ్డాయి. పంత్‌ను రూ.11కోట్లతో వదులుకోగా, ఎల్ఎస్‌జీ, ఎస్ఆర్‌హెచ్ రూ. 20.50 కోట్ల వరకు బిడ్డింగ్ వార్ సాగాయి.ఆ తర్వాత ఎస్ఆర్‌హెచ్ డ్రాప్ అవుట్ అయింది. ఢిల్లీ చివరి నిమిషంలో తమ రైట్ టు మ్యాచ్‌ని వినియోగించుకునేందుకు ప్రయత్నించింది. చివరికి రికార్డు వేలం రూ. 27 కోట్లతో పంత్‌ను కొనుగోలు చేసింది. మెగా వేలానికి ముందు కేఎల్ రాహుల్‌ను వదులుకున్న లక్నో జట్టుకు రిషబ్ పంత్ కెప్టెన్‌గా ఉంటాడని అందరూ భావిస్తున్నారు. గత సీజన్‌లో టాప్ ఆర్డరే విఫలమవ్వడంతో తర్వాత వచ్చే బ్యాట్సమెన్లు కూడా చేతులెత్తేస్తున్నారు. దీంతో పంత్‌పైనే ఎల్ఎస్‌సీ భారీ అంచనాలు పెట్టుకుంది. 2021 నుండి ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన పంత్, 43 మ్యాచ్‌లలో జట్టును నడిపించాడు. 54.65% సక్సస్ రేటుతో 23 విజయాలు సాధించాడు. దీంతో లక్నో సూపర్ జెయింట్స్ పగ్గాలు పంత్ చేపడుతాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ విషయంపై నుండి అధికారిక ప్రకటన రాలేదు. కానీ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టడం ఖాయంగా కనిపిస్తుంది. జట్టు: నికోలస్ పూరన్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, మొహ్సిన్ ఖాన్, ఆయుష్ బడోని, రిషబ్ పంత్ (రూ. 27 కోట్లు), డేవిడ్ మిల్లర్ (రూ. 7.5 కోట్లు), ఐడెన్ మార్క్రామ్ (రూ. 2 కోట్లు), మిచెల్ మార్ష్ ( రూ. 3.40 కోట్లు), అవేష్ ఖాన్ (రూ. 9.75 కోట్లు), అబ్దుల్ సమద్ (రూ. 4.20 కోట్లు), ఆర్యన్ జుయల్ (రూ. 30 లక్షలు), ఆకాష్ దీప్ (రూ. 8 కోట్లు), హిమ్మత్ సింగ్ (రూ. 30 లక్షలు), ఎం. సిద్ధార్థ్ (రూ. 75 లక్షలు), దిగ్వేష్ సింగ్ (రూ. 30 లక్షలు), షాబాజ్ అహ్మద్ (రూ. 2.40 కోట్లు), ఆకాష్ సింగ్ (రూ. 30 లక్షలు), షామర్ జోసెఫ్ (రూ. 75 లక్షలు), ప్రిన్స్ యాదవ్ (రూ. 30 లక్షలు), యువరాజ్ చౌదరి (రూ. 30 లక్షలు), రాజవర్ధన్ హంగర్గేకర్ (రూ. 30 లక్షలు), అర్షిన్ కులకర్ణి (రూ. 30 లక్షలు), మాథ్యూ బ్రీట్జ్కే (రూ. 75 లక్షలు).

## పృథ్వీపై ఆసక్తిచూపని ఫ్రాంచైజీలు



2018 అండర్ 19 ప్రపంచకప్ విజయంతో ఓ కుర్రాడు తారా జువ్వలా భారత క్రికెట్‌లోకి దూసుకొచ్చాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ను తలపిస్తూ.. భారత భవిష్యత్తు ఆటగాడిగా ప్రశంసలు అందుకున్నాడు. 19 ఏళ్ల వయసులోనే భారత జట్టు తరపున టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఫస్ట్ మ్యాచ్‌లోనే సెంచరీ బాది అందరి నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఆ కుర్రాడి బ్యాటింగ్‌ను చూసి టీమిండియాకు మరో కోహ్లీ దొరికాడని అంతా అనుకున్నారు. భవిష్యత్తులో టీమిండియాను ఏలుతాడని సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలు మెచ్చుకున్నారు. కానీ 6 ఏళ్ల తర్వాత అదే కుర్రాడు ఐపీఎల్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. అతన్ని కనీస ధరకు తీసుకునేందుకు కూడా ఫ్రాంచైజీలు ఆసక్తిచూపలేదు. అంతలా దిగజారిన ఆ ఆటగాడు ఎవరో కాదు.. టీమిండియా సెన్సేషన్ పృథ్వీ షా..! టాలెంట్ ఉంటే సరిపోదు.. అందుకు తగ్గట్లు క్రమశిక్షణ ఉండాలి అనే పెద్దల మాట పృథ్వీ షా కెరీర్‌ను చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. చిన్నవయసులోనే డబ్బు,ఫేమ్ రావడంతో పృథ్వీ షా గాడి తప్పాడు. చెడు స్నేహాలతో పాటు ఆటపై ఫోకస్ తగ్గింది. దానికి తోడు గాయాలు అతన్నివెంటాడాయి. 2018 ఆస్ట్రేలియా పర్యటనలో ఫీల్డింగ్ చేస్తూ గాయపడటం అతని కెరీర్‌ను అగాథంలోకి నెట్టింది. ఆ తర్వాత దగ్గు సిరప్ తాగి డోపింగ్ టెస్ట్‌లో విఫలమై బీసీసీఐ నుంచి నిషేధం ఎదుర్కొన్నాడు. ఐపీఎల్‌లో సత్తా చాటినా.. నిలకడలేమి అతనికి అవకాశాలు రాకుండా చేసింది. అవకాశాలు వచ్చినా తుది జట్టులో ఆడలేని పరిస్థితి ఏర్పడింది. కౌంటీ క్రికెట్, దేశవాళీ క్రికెట్‌లో సెంచరీల మోత మోగించినా.. గాయాల బారిన పడటంతో అతని కెరీర్‌ను మరింత నాశనం చేసింది. స్వప్నగిల్ అనే యూట్యూబర్‌తో జరిగిన గొడవ అతనికి తీవ్ర నష్టం చేసింది. వరుస గాయాలు.. అవకాశాలు లేకపోవడంతో పృథ్వీ షా తీవ్ర డిప్రెషన్‌కు లోనయ్యాడు. ఫిట్‌నెస్‌పై దృష్టిసారించలేకపోయాడు. నాలుగేళ్ల వయసులోనే తల్లి మరణించడంతో.. తండ్రి చాటున పెరిగిన పృథ్వీ షా.. స్వయంకృపరాధంతో పాటు విధిరాత కూడా కలిసిరాలేదు. 23 ఏళ్ల వయసులోనే పొట్ట, బట్టతో కనిపించి తీవ్ర బాడీషేమింగ్‌కు గురయ్యాడు. కోచ్‌ల మాట వినకపోవడం.. సరిగ్గా ప్రాక్టీస్ చేయకపోవడంతో ముంబై జట్టు కూడా అతన్ని రంజీ టీమ్ నుంచి తప్పించింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మళ్లీ ముంబై జట్టులోకి రీఎంట్రీ ఇచ్చినా మునపటిలా ఆకట్టుకోలేకపోయాడు. రంజీ ట్రోఫీలోనూ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. దాంతో ఫ్రాంచైజీలు పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపించలేదు.

## పింక్ బాల్ టెస్ట్‌కి రంగం సిద్ధం

### డిసెంబర్ 6 నుంచి జరగనున్న మ్యాచ్ కి పింక్ బాల్



భారత్ - ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించింది. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత జట్టు 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి శుభారంభం చేసింది. ఇప్పుడు రెండో టెస్టు మ్యాచ్‌కి ఇరు జట్లు సిద్ధమవుతున్నాయి. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి ప్రారంభం కానుంది. అడిలైడ్ వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ పింక్ బాల్ టెస్ట్. అంటే, ఈ టెస్ట్ మ్యాచ్ డే/నైట్ జరగనుంది. అందుకే ఈ మ్యాచ్‌లో రెడ్ బాల్‌కు బదులు పింక్ బాల్‌ను వినియోగిస్తున్నారు.దీని ప్రకారం డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లోని ఓవల్ మైదానంలో పింక్ బాల్ టెస్టు మ్యాచ్ జరగనుండగా, ఈ మ్యాచ్‌లో టీమిండియాకు రోహిత్ శర్మ నాయకత్వం వహించనున్నాడు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు హిట్‌మ్యాన్ అందుబాటులో లేడు. వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరమయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తన గైర్హాజరీలో టీమ్ ఇండియాను విజయవంతంగా నడిపించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ జట్టులోకి రావడంతో కెప్టెన్ స్థానంతో ప్లేయింగ్ ఎలెవన్‌లో కనిపించనున్నాడు. హిట్ మ్యాన్ రాకతో తొలి మ్యాచ్ ఆడిన దేవదత్ పడిక్కల్ ఔట్ తప్పుకోనున్నాడు.భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యస్సవి జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్ , ఆకాష్ దీప్, పర్ధీష్ కృష్ణ, హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, దేవదత్ పడిక్కల్.
ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు: పాట్ కమిన్స్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్‌చాగ్నే, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ, జోష్ ఇంగ్లిస్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లియాన్, స్కాట్ బోలాండ్.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





## రెండున్నరేళ్ల తర్వాత బుట్టబొమ్మ బరిలోకి!

ముంబై బ్యూటీ పూజాహెగ్డే మళ్లీ సౌత్ లో కంబ్యాక్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఎంత వేగంగా సౌత్ ని వదిలి నార్త్ కి వెళ్లిందో? అంతే వేగంగా మళ్లీ తిరిగొచ్చింది. బాలీవుడ్ లో పరాజయాలు అమ్మడినికి బ్యాక్ టూ పెవిలీయన్ అనిపించాయి. లక్కీగా కోలీవుడ్...టాలీవుడ్ లో అవకాశాలు వచ్చాయి. సాధారణంగా ఇలా వెళ్లిన హీరోయిన్ కి ఛాన్సులు రావు. ఆవిషయంలో అమ్మడు ఎంతో లక్కీ అనే చెప్పాలి. ఇక అమ్మడు తమిళ్ లో రెండున్నరేళ్ల తర్వాత మళ్లీ మ్యాకప్ వేసుకుంది. ప్రస్తుతం దళపతి విజయ్ 69వ చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. సినిమా షూటింగ్ కూడా ఇప్పటికే ప్రారంభమైంది. విజయ్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. తాజాగా పూజాహెగ్డే కూడా టీమ్ తో జాయిన్ అయింది. నిన్నటి నుంచి టీమ్ తో కలిసి పనిచేస్తుంది. విజయ్ సినిమా తర్వాతే బాలీవుడ్ కి వెళ్లిపోయింది. మళ్లీ అదే విజయ్ సినిమాతో కంబ్యాక్ అవుతోంది. విజయ్ హీరోగా నటించిన %-%బీస్ట్%-% లో అమ్మడు నటించిన సంగతి తెలిసిందే.

ఆ సినిమా రిలీజ్ అయి రెండున్నరేళ్లు అవుతుంది. ఆ తర్వాత మళ్లీ కోలీవుడ్ సినిమా చేయలేదు. బాలీవుడ్ లో బిజీగా ఉండటంతో ఇక్కడి సినిమాలపై ఫోకస్ పెట్టలేదు. అలా కోలీవుడ్ కి దూరమైన పూజా మళ్లీ అదే విజయ్ సినిమాతో కంబ్యాక్ అవ్వడం విశేషం. ఈసినిమాలో అవకాశం రావడం పట్ల విజయ్ కూడా కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది.



## నేను బికినీ ధరించడం అందరికీ సమస్యలా అనిపించింది: నయనతార

సూర్య హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'గజిని'. ఏఆర్ మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ తమిళ చిత్రంలో ఆసిన్, నయనతార హీరోయి-న్లుగా నటించారు. 2005లో వచ్చిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. ఇది తెలుగులోనూ మంచి విజయం సాధించింది. అయితే ఈ సినిమా తనకు లోయెస్ట్ పాయింట్ అని లేడీ సూపర్ స్టార్ నయనతార తెలిపింది. అలానే 'బిల్లా' సినిమాలో బికినీ ధరించడం అప్పట్లో అందరికీ పెద్ద సమస్యలా అనిపించిందని చెబుతోంది. నయన్ జీవితం ఆధారంగా రూపొందించిన "నయనతార బియాండ్ ది ఫెయిరీ టేల్" డాక్యుమెంటరీ ఫిల్మ్ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ గ్లింప్స్ ను ఓటీటే సంస్థ సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ లో షేర్ చేసింది. ఇందులో నయనతార 'గజినీ' సినిమాలో తాను ధరించిన దుస్తులు వల్ల బాడీ షేమ్‌కు గురయ్యానని చెప్పింది. అయితే అందులో తన తప్పేమీ లేదని, దర్శకుడు ఏఆర్ మురుగదాస్ ఏం చెప్పాడో అదే తాను చేశానని తెలిపింది. అజిత్ కుమార్ హీరోగా నటించిన 'బిల్లా' సినిమాలో బికినీ వేయడం గురించి కూడా నయన్ మాట్లాడింది. "నేను చేసిన బికినీ సీన్ పైనే మొత్తం డ్రామా నడిచింది. అది ప్రతి ఒక్కరికీ సమస్యలా అనిపించింది. కానీ నేను అనుకున్నాను.. ప్రతీది అలానే కదా మారుతుంది. నిజమే కదా?. నేను ఏదో ప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో అలా చేయలేదు, నాకు నా దర్శకుడు చెప్పడంతో ఆ సీన్ చేశాను. సినిమాకి అవసరం కాబట్టి చేసాను. అది నాకు బాగా పని చేసిందని నేను భావిస్తున్నాను" అని నయనతార చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే, పెళ్ళై ఇద్దరు పిల్లల తల్లైనా నయనతార హవా ఏమాత్రం తగ్గడం లేదు. ఓవైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే, మరోవైపు కంటెంట్ ఓరియంటెడ్ ఫీమేల్ ఓరియంటెడ్ సినిమాలతో అలరిస్తోంది. ప్రస్తుతం ఆమె చేతిలో అర డజనుకు పైగా ప్రాజెక్ట్స్ ఉన్నాయి. రక్కయీ, టెస్ట్, మన్నంగట్టి సిన్స్ 1960, డియర్ స్టూడెంట్స్, తని వరువన్ 2, గుడ్ బ్యాడ్ అగ్లీ, మూకుతి అమ్మన్ 2, టాక్సిక్ వంటి 8 చిత్రాల్లో నయన్ నటిస్తోంది.





## ఇక్కడ ప్రతిదీ కష్టమే : కృతిసనన్

ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చితనకం టూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కృతిసనన్. తెలుగులో మహేశ్ బాబుతో వన్ నేనొక్కడినే, నాగచైతన్యతో దోచెయ్ సినిమాల్లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం హిందీపైనే ఫోకస్ పెట్టిందని తెలిసిందే. ఈ బ్యూటీ 2024 ఈవెంట్‌లో సందడి చేసింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఇంటర్వ్యూలో ఇండస్ట్రీలో నెపోటిజమ్ (బంధు ప్రీతి)తోపాటు తన డ్రీమ్ రోల్ ఏంటో చెప్పుకొచ్చింది. డ్రీమ్ రోల్ గురించి మాట్లాడుతూ.. నాకు సూపర్ ఉమెన్ పాత్ర చేయాలని ఉంది. పూర్తిగా నెగెటివ్ పాత్రలో నన్ను నేను ఆవిష్కరించుకోవాలను కుంటున్నానని చెప్పింది. నెపోటిజమ్‌కు ఇండస్ట్రీ పెద్దగా బాధ్యత వహించదని నేను భావిస్తున్నా. కానీ ఈ విషయంలో మీడియా, ప్రేక్షకులు చాలా కీలక పాత్ర పోషిస్తారు. కొందరు స్టార్ కిడ్స్ పట్ల మాత్రం మీడియా ఎలా వ్యవహరిస్తుందో ప్రేక్షకులు చూడాలనుకుంటారు. ప్రేక్షకులు ఆ స్టార్ కిడ్స్ పట్ల ఆసక్తి చూపించడం వల్ల వారితో సినిమా చేయాలని ఇండస్ట్రీ భావిస్తుంది. ఇది ఒక సర్కిల్ అని నేననుకుంటున్నానంది. మీరు ప్రతిభావంతులైతే ఇండస్ట్రీకి చేరుకుంటారు. ప్రతిభావంతులు కాకపోతే, ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వలేకపోతే, అక్కడికి చేరుకోలేరు. నేను వచ్చినప్పటి నుంచి ఇండస్ట్రీ నాకు సాదర స్వాగతం పలికింది. మీరు సినిమా బ్యాక్ గ్రౌండ్ నుంచి రానప్పుడు.. మీరు కోరుకున్నది అందుకునేందుకు సమయం పడుతుంది. మ్యాగజైన్ కవర్‌లో చోటు సంపాదించుకో వడానికి కూడా టైం పడుతుంది. కాబట్టి ప్రతీదీ కొంచెం కష్టంతోనే కూడుకుని ఉంటుందని చెప్పుకొచ్చింది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986